
N.S
నాగిరెడ్డి
డెత్
మెసెంజర్

# డెత్ మెసెంజర్

(ఎకిల్లర్ స్పై థ్రిల్లర్)

రచన :

N.S నాగిరెడ్డి

Cell : 8885740346
బ్రిలియంట్ బుక్స్
గులాబితోట, విజయవాడ - 3.

**DEATH MESSANGER**

A Novel by

**N.S. Nagireddy**
Gulabhi Thota, Vijayawada - 520 003.

E : Books First Edtion - 2013

(C) అన్ని హక్కులు రచయితవి

ప్రచురణ :
**బ్రిలియంట్ బుక్స్**
గులాబితోట, విజయవాడ - 3
సెల్ : **8885740346**

ఈ నవలలోని కథ, పాత్రలు, సంఘటనలూ, సన్నివేశాలూ, కేవలం కల్పితం, ఎవర్నీ ఉద్దేశించి వ్రాయబడినవి కావు.

టైప్ సెట్టింగ్,
**శ్రీ పరమేశ్వరి ప్రెస్,** విజయవాడ - 2.

# డెత్ మెసెంజర్

పెదవుల మధ్య ఎర్రగా వెలుగుతూ, సన్నని పొగలు విడుస్తున్న గోల్డ్ టిప్డ్ సిగరెట్ పీకని క్రిందకు జారవిడిచి బూటుకాలితో నలిపాడు కిల్లర్.

అది ఢిల్లీ అవుట్ స్కర్ట్‌లోని లోక్లాస్ ఏరియా! ఏమాత్రం నీట్‌నెస్‌ని అభిలషించే వారయినా ఆ ప్రాంతానికి అసలురారు. వచ్చిన వాళ్ళను ఆ చుట్టు ప్రక్కల వాళ్ళెవరూ పట్టించుకోరు.

బ్లాక్ కలర్ పాంట్‌లో అదే రంగు పుల్‌హాండ్స్ షర్ట్ ఇన్‌సర్ట్‌చేసి, రెండు జేబుల్లో చేతులు దోపుకుని ఏదో అర్జంట్ పనిమీద పోతున్నవాడిలా గోచరిస్తున్న కిల్లర్ అటు–ఇటూ తిలకించి చటుక్కున ప్రక్కకు తిరిగాడు.

ఎదురుగా వుంది నైట్‌క్వీన్ రెస్టారెంట్. అలాంటి రెస్టారెంట్స్‌లో బార్ సెక్షన్ కంపల్సరీ ఎటాచ్‌చేసి వుంటుందని అతనికి తెలుసు.

తనని ఎవరూ గమనించడం లేదని కన్ఫర్మ్ చేసుకోవడానికి బార్ ముందున్న ఎలక్ట్రిక్ పోల్ముందు ఆగి కొన్ని నిముషాలు పాస్ చేశాడు.

సమయం రాత్రి తొమ్మిదిగంటలు దాటుతోంది. బార్లో కలెక్షన్ మంచి రంజుగా వుండే టైం!

ఆ బార్ బయటకు ఏమంత ఎట్రాక్టివ్గా లేకపోయినా, ఆ చుట్టుప్రక్కల ఆమాత్రం బార్లేదు గనుక రష్గానే వుంది.

అప్పడప్పుడూ బార్ లోపలనుండి బయటకు ఒకటీ అరావస్తున్నారు. కిల్లర్కి కావలసింది కూడా అదే! ఆ హడావిడిలో తమ గురించి పట్టించుకునే వాళ్ళుండరు.

చక-చక లోపలకు నడిచాడు. గ్లాస్డోర్ ముందున్న దర్వాన్ వినయంగా డోర్ తెరచి పట్టుకున్నాడు.

లోపల అంతా కోలాహలం ! గ్లాసుల చప్పుళ్ళు, ఫోర్క్‌లు పింగాణీ ప్లేట్లకు తగులుతుంటే లైట్గా వినవచ్చే ధ్వనులు!

లోపల ఎంత రంగులు వేసినా ఆకర్షణ కానరాలేదు. రెస్టారెంట్ మధ్యన నిలబడి హాలు అంతా పరికించిచూశాడు.

ఓ మూలన టేబుల్కి అటు-ఇటూ రెండు కుర్చీలు వున్నాయి. ఒకదాన్ని ఆక్రమించుకుని వున్నాడు సుమారు అరవయ్యేళ్ళ వ్యక్తి.

ఎడమ కంటికి గుండ్రంగా వున్న ఒకే ఒక్కగ్లాసు అమర్చుకుని, చేతులోని గ్లాస్లోని బ్రాందీని మెల్లగా సిప్ చేస్తున్నాడు.

డిమ్లైట్లు కావడం వలన మిగిలిన వారెవరూ ఆ ముదుసలి వ్యక్తి ఎవరో తెలుసుకోలేరు. అయినా అది అతని అసలు రూపం కాదు !

ఆ వ్యక్తి భారతదేశానికి చెందిన మిలటరీ ఇంటలి జెన్స్ డైరెక్టర్ ! ఇండియా ఇంటలిజెన్స్ విభాగంలో అతనికున్న పవర్స్ వూహించనలవి కానివి.

కిల్లర్ సూటిగాపోయి అతని ముందు కూర్చున్నాడు. ఎమ్. ఐ. డి. ని గుర్తుపట్టడానికి అతని కంటికున్న గ్లాసే ఆధారం.

అతను కిల్లర్ని కూర్చోమని సైగచేసి బేరర్కి మరో పెగ్ బ్రాందీ ఆర్డర్ చేశాడు. సిగరెట్ తీసి వెలిగించుకుంటూ “మరీ చల్లగా, చలిగా వుంది కదూ?” అన్నాడు.

కిల్లర్ నవ్వాడు. “ఏమో! నాకలాంటి ఫీలింగ్లేదు!” అన్నాడు కిల్లర్ పొలైట్గా.

“నాకు తెలుసు. అందుకే ఈ ఎస్సయిన్మెంట్కి నిన్ను ఎన్నుకున్నాను మిస్టర్ నరేంద్ర! భారతీయుడి వయిన నీవు నీ దేశానికి సేవచేసి రుణం తీర్చుకునే అవకాశం ఇన్నాళ్ళకు లభించింది!” అన్నాడు డైరెక్టర్ మెల్లగా.

“నా మాతృదేశానికి సేవచేసే అవకాశంకోసం నేనెప్పుడూ ఎదురు చూస్తునేవుంటాను. చెప్పండి!” అన్నాడు కిల్లర్.

అయినా లోలోపల అతనికి సందిగ్ధంగానే వుంది. ప్రమాదాలను గురించి ముందుగా హెచ్చరించే అతని సిక్స్తసెన్స్ ఆ బార్లో అడుగుపెట్టిన క్షణం నుండీ అతన్ని రిమైండ్ చేస్తూనే వుంది.

సంథింగ్ రాంగ్ ! ఏదో జరగరానిది జరగబోతుందని అనిపిస్తోంది. ఏమిటో వూహ కందడంలేదు. ఒకమారు బార్ అంతా కలియ చూశాడు.

అంతమందిలో అనుమానించాల్సిన వ్యక్తి ఎవరో గెస్ చేయడం చాలా కష్టం ! అయినా ఎలాంటి సిచ్యుయేషన్‌ని అయినా ఫేస్ చేయడం అతనికి అలవాటే !

కిల్లర్ చూపుల్లోని ఆందోళనని ఈజీగా గ్రహించాడు ఎమ్. ఐ. డైరక్టర్ భరత్. "వాట్ హాపెండ్, నరేన్ ! ఏమయినా డౌట్‌గా వుందా?"

తల అడ్డంగా తిప్పాడు కిల్లర్. "నథింగ్ సర్!" అంటూ భుజా లెగరేశాడు.

తన అనుమానం డైరక్టర్ భరత్‌కి చెప్పడం వలన ప్రయోజనంలేదు. సాధారణంగా తనని ఆఫీసుకి పిలవాలి.

కానీ ఈ బార్‌కి పిలిచాడంటే ఏదో ముఖ్యమయిన ఎస్సయిన్‌మెంట్ అయివుండాలి.

ఎమ్. ఐ. డైరక్టర్ మెల్లగా సిగరెట్‌ని పీలుస్తూ, చాలా తాపీగా చెప్పాడు.

"నువ్వు అత్యంత రహస్యంగా నిర్వహించాల్సిన పని– ఒక మనిషిని చంపడం, నరేంద్రా!"

కిల్లర్ ఆశ్చర్యపోలేదు. తనని ఎవరు ఆహ్వానించినా ఆలాంటి పనులపైనే అని అతనికి విదితమే! "వివరాలు చెప్పండి...!" అన్నాడు.

"నువ్వొక డిఫెక్టర్‌ని చంపాలి. పుట్టిన గడ్డకు ద్రోహం చేసి, పరాయిదేశంతో చేతులు కలిపిన ఒక నమ్మక ద్రోహిని...!"

"ఎక్కడున్నాడా నమ్మకద్రోహి?"

"భారతదేశంలో లేదు. ప్రస్తుతం రష్యాలో వున్నాడు." అన్నాడు భరత్ కూల్‌గా.

వులిక్కిపడ్డాడు కిల్లర్. ఇటీవల తనకొచ్చే ఎస్సయిన్‌మెంట్‌లు అన్నీ రష్యా వెళ్ళాల్సినవే కావడం కాకతాళీయం. అయినా తనమీద కె.జి.బి. స్పెషల్ ఇంట్రెస్ట్ తీసుకునే పరిస్థితులను అవే ఏర్పరస్తాయ్.

"ఎవరతను?" తన భావాలను కప్పిపుచ్చుకుంటూ అడిగాడు కిల్లర్.

"పాండే... దేశపాండే...! విచారకరమయిన విషయం ఏమంటే ఇతను సామాన్యమైన వ్యక్తికాదు. డిఫెన్స్‌వింగ్‌లో అతికీలకమయిన డిఫెన్స్ ఎడ్వయిజర్‌గా పదవిని నిర్వహిస్తున్నాడు. ఇటీవల కాలంలో ఎన్నో డిఫెన్స్ సీక్రెట్‌లు బయట దేశాలకమ్మ బడ్డాయనీ అందరికీ తెలుసుగా. అందులో తెరమరుగున వున్న అసలువ్యక్తి ఎవరనేది తెలుసుకోవడానికి దర్యాప్తు జరుగుతోంది. ఆ మూలవిరాట్ ఇతనేనని తేలింది!"

"ఎలా...? అసలు అతనేనని ఎలా కన్ఫర్మ్ అయింది?"

"వెరీ సింపుల్ ! మనదేశం రష్యాతో అత్యంత స్నేహంగా వుంటుందని మీకు తెలుసుగా. ఇటీవల మూడో కంటికి తెలియకుండా ఆటమిక్ మిస్సయిల్స్ అమర్చబడిన న్యూక్లియర్ సబ్ మెరైన్లను రెండింటిని పది సంవత్సరాలపాటు లీజ్‌కి తీసుకునే ప్రపోజల్ తయారు చేయబడింది. దాన్ని ప్రధాన మంత్రి ఆప్రూవల్‌కి పంపడం జరిగింది...!"

"అంత మాత్రాన...!" అసందిగ్ధంగా చూశాడు కిల్లర్.

"అది చాలా సీక్రెట్ ఫైల్! ఒక్క ప్రధానమంత్రి తప్ప మరొకరు తెరవడానికి వీల్లేదు. కానీ తెరచి చూడబడింది. అంతేకాదు, అందులోని కాంట్రాక్ట్ డీల్ మైక్రోఫిల్మ్‌లోకి ఎక్కించబడింది !"

కిల్లర్ బరువుగా వూపిరి పీల్చి వదిలాడు.

"కానీ పాండే బాడ్‌లక్ ! ఆ ఫైల్‌ని ఓపెన్ చేసిందెవరో తేల్చుకోవడానికి చేసిన దర్యాప్తులో అతనేనని తేలిపోయింది. అతన్ని ఆరెస్ట్‌చేసే లోపుగానే అదృశ్యమయిపోయాడు. అతను రష్యాచేరిపోయినట్లు రష్యాలోని మన ఏజంట్ కన్ఫర్మ్‌చేశాడు. అయితే అతనెక్కడున్నాడన్నది తెలియదు !"

కిల్లర్ సిగరెట్ తీసి వెలిగించుకున్నాడు.

"ఇది చాలా రీస్కీ జాబ్...! రష్యా వెళ్ళడమే పెద్ద ప్రమాదం. అందులో ఎక్కడున్నాడో తెలియని మనిషికోసం వెదుకులాడటం ఇంకా డేంజర్...!"

"అఫ్‌కోర్స్! కానీ అందుకు ఒక ఏర్పాటు చేశాం. రష్యాలోని మన ఏజంట్ దుబాసీ ఈ పనిమీదనే వున్నాడు. మీరు అక్కడికి చేరుకునేసరికి అతను తెలుసుకోవచ్చు!"

"అతనే నన్ను కలుసుకుంటాడా?"

"అతన్ని కలుసుకోవడానికి సంబంధించిన వివరాలు అన్ని ఈ ఫోల్డర్‌లో వున్నాయి. మీరు భారతీయులయి వుండి, భారతదేశానికి చెందిన ఎస్సయిన్‌మెంట్‌ని టేకప్ చేయడం ఇది రెండోసారి కదూ?' అంటూ ఫోల్డర్‌ని అందించాడు.

"అవును. 'డెత్ ప్లేయర్స్' నా మొట్టమొదటికేసు ! నేను అక్కడికి నా స్వంత పద్ధతిమీద చేరుకోవాలా?"

"అవసరం లేదు. రష్యాలో మాస్కోకి వంద కిలో మీటర్ల దూరంలో 'నాన్‌టామ్' అనే ఏరియా వుంది. రష్యాతో స్నేహ సంబంధాలు పెంచుకునే ప్రయత్నంలో అక్కడ మనదేశం ఎలక్ట్రానిక్స్ రిసెర్చ్ సెంటర్ ఎరేంజ్ చేసింది. అక్కడ మనవాళ్ళకు రష్యన్ ఎలక్ట్రానిక్ స్పెషలిస్ట్‌లు ట్రయినింగ్ ఇస్తున్నారు. నువ్వు ఆ సంస్థకు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1428**

*** * ***

**Read other books of N. S. Nagireddy @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=N.S.+Nagi+Reddy&id=224**